TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana


నేడు బగ్గీవన్‌రాం జయంతి 2లో.

సంపుటి: 14 సంచిక: 53 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ శనివారం 05-04-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

# విద్యాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, తెలంగాణవాణి:

విద్యాశాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు, ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ జనరల్ సెక్రటరీ, మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. పాఠశాల విద్యా వ్యవస్థలో లోపాలు, తీసుకురావాల్సిన సంస్క రణలపై వారు ఈ సందర్భంగా చర్చిం చారు.



## పునరుద్ధరించిన
# కన్వేయర్ బెల్టు

### కొనసాగుతున్న స్టీల్ వ్యర్థ పదార్థాల తొలగింపు



హైదరాబాద్, తెలంగాణవాణి:

శుక్రవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.సమీక్ష సమావేశం అనంతరం ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, మాట్లాడుతూ... సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ..సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలు ను లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ ,మట్టి తవ్వకాలు చేపడుతూ 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను,బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సహాయక చర్యల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసులు, , జి ఎస్ ఐ అధికారులు రాజ్ కుమార్, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి హరీశ్ రావు
# బహిరంగ లేఖ



### రాష్ట్రంలో జరుగుతున్న విక్రుత పాలన పట్ల తీవ్ర నిరసన

హైదరాబాద్, తెలంగాణవాణి:

మీరు రాజ్యాంగ విలువల గురించి దేశం మొత్తం తిరిగి మాట్లాడుతుంటే, రేవంత్ తన అనాలోచిత, అవగాహనరాహిత్యం వల్ల నిత్యం రాజ్యాంగ్యాన్ని అవమానిస్తున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తే అటోమేటిక్ గా డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం చేస్తామని మీరు ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు విరుద్ధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఇదే విషయంపై సుప్రీం కోర్టును సైతం అవమానపరిచే విధంగా అసెంబ్లీ లోపల, వెలుపల చేసిన రేవంత్ వ్యాఖ్యల పట్ల సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజ్ ను వ్యతిరేకిస్తున్న మీరు తెలంగాణలో రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ రాజ్ పాలనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఇక్కడ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్‌డోజర్లు పంపి పేద, మధ్య తరగతి ఇండ్లు కూలగొడుతున్నాడు. ఈ విధ్వంస పూరిత వైఖరి హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరి వందల ఎకరాల్లో విధ్వం సానికి తెర తీసింది. జాతీయపక్షి నెమలి సహా ఇతర పక్షులు, జంతువులు తమ ఆవాసాలు కోల్పో యాయి. మరోవైపు ఈ దుర్మార్గాన్ని వ్యతిరే ఒకిస్తూ నినదిస్తున్న హెచ్ సీ యూ విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసుల దాష్టీకం అందరిని తీవ్రంగా కలిచి వేసింది. ఒక్క మీ కాంగ్రెస్ పార్టీ మినహా హెచ్ సీ యూ విషయంపై ఎన్ ఎస్ యూ ఐ సహా అన్ని పార్టీలు, వర్గాలు తీవ్రంగా ఖండించాయి. వ్యతిరేకించాయి. రోహిత్ వేముల ఆత్మహత్య సమయంలో హెచ్ సీ యూ సందర్శించిన మీకు అప్పటి మా ప్రభుత్వం ఎస్కార్ట్ ఇచ్చి, పోలీసు బందోబస్తు ఇచ్చి నిరసన తెలిపేందుకు అవకాశం కల్పించిందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ సమయంలో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హెచ్ సీ యూ విద్యార్థులకు మీరు హామీ ఇచ్చిన విషయం గుర్తుందా? నేడు అదే యూనివర్సిటీలో మీ సీఎం రేవంత్ రెడ్డి ఇంత దుర్మార్గం చేస్తుంటే మీరు మౌనంగా ఉండటం సెంట్రల్ యూనివర్సిటీతో సహా యావత్ తెలంగాణను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది.్ సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీ యూలో విధ్వంస కాండను ఆపలేదు.్ హెచ్ సీ యూ విషయంలో మీరు, మీ పార్టీ మౌనంగా ఉండడానికి కారణం తెలపాలని హెచ్ సీ యూ విద్యార్థులు, యావత్ తెలంగాణ ప్రజల తరుపున మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాం.్ మీరు క్రోనీ కాపిటలిజంకు వ్యతిరేకంగా మరియు అదానీ వ్యాపార విస్తరణపై దేశవ్యాప్తంగా గట్టిగా పోరాటం చేస్తుంటే, ఇక్కడ మీ ముఖ్యమంత్రి ఆదానీకి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించారు. ఆదానీ సిమెంట్ ఫ్యాక్టరీ భూసేకరణ కోసం నల్గొండ జిల్లాలో రైతులపై పోలీసులు దాడి చేస్తే, మీరు మౌనంగా ఉండి పోయారు. ఫార్మావిలేజ్ పేరుతో పచ్చని పొలాల్లో చిచ్చు రేపి, ఆదివాసీ రైతులను చితగ్గొట్టి, బేడీలు వేస్తే మౌన మునిగా మిగిలిపోయారు. ఒకవైపు మీరు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే, మరోవైపు మీ ముఖ్యమంత్రి ఆయనను "బడే భాయ్" అని సంభోదిస్తున్నారు. ఇవన్నీ మీ అంగీకారంతో జరుగుతున్నాయా, లేక మీకు తెలిసి కూడా మౌనం వహిస్తున్నారా? అనే దానిపై తెలంగాణ సమాజం మీ నుండి స్పష్టమైన వివరణ ఆశిస్తున్నది. మీరు ప్రవచిస్తున్న నీతి సూక్తులను మీ ముఖ్యమంత్రి మరియు మీ కాంగ్రెస్ ప్రభుత్వం పాటించే విధంగా తగు సూచనలు ఇస్తారని ఆశిస్తున్నాను.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

- వారికి ఉద్యోగాలు కల్పిస్తేనే
- తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
-స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించాం
- వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్, తెలంగాణవాణి:

నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. "ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యోగాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని" మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్– రీజినల్ రింగ్ రోడ్ మధ్యన చేయాల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళ్తున్నదని వివరించారుయాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

### రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి పేరుతో

# ఫ్లెక్సీ కట్టుకొని బాధితుల నిరసనలు

**ఈ భూమికి వారసులము మేము.**

**కబ్జా స్థలంలో నిరసన వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబం.**







కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి పేరుతో ఫ్లెక్సీ కట్టుకొని సర్వేనెంబర్ 100 లో 28 గుంటల భూమిని కబ్జా చేసి అక్ర మంగా తన కుటుంబ సభ్యుల కోర్టు నుండి కన్సెంట్ డిగ్రీ చేసుకున్నాడని బాధితులు లింగంపల్లి నారాయణ కుటుంబ సభ్యులు 100 సర్వే నెంబర్లో భూమిలో టెంట్ వేసుకొని నిరసన వ్యక్తం చేస్తున్నారు.బాధితుడు లింగంపల్లి నారాయణ మీడియాతో మాట్లాడారు.గడప పర్వతాలు 1954లో పహానిలో మ్యాన్వెల్ వరకు పట్టాగా కొనసా గారు.పర్వతాలుకు కూతురు 1994లో పేరు మార్పు చేసుకుంది లింగంపల్లి పోచమ్మ కొటేషన్ చేసుకుంది.కొడుక్కు లింగంపల్లి నారాయణ సర్వే నెంబర్ 100 లో ఎకరం 20 గుంటల భూమి ఉందని వెల్లడించారు.లింగంపల్లి నారా యణ ఆర్టీసీ డ్రైవర్ కావడంతో బిజీబిజీగా ఉండడం చూసి దళితులైన మా భూమిపై కన్నేసిన బంగారు స్వామి కుటుంబ సభ్యు లు వ్యూహం పన్నారని బాధితుడు నారాయణ పేర్కొన్నారు.ఈ భూమికి సంబంధంలేని బెజ్జంకి కొండయ్య 847 గజాల భూమిని అమ్మాడని సాదా భయాన ద్వారా కోర్టు కన్సెంట్ డిగ్రీ కుటుంబ సభ్యుల పేరుపై బంగారు స్వామి డాక్టర్ చేయించారని బాధితులు వాపో యారు.నలుగురు పేర్లు1) బంగారు రజిని ప్రియదర్శిని 2) పెద్దపెల్లి రవీందర్ 3) పెద్దపెల్లి నరసింహులు 4) పెద్దపెల్లి సుశీల బంగారు స్వామి డాక్టర్ కుటుంబ సభ్యులు భార్య, బామ్మర్ది ,మామ,అత్తమ్మ పేర్ల పైన ఒక్కొక్కరికి 847 గజాలు భూమిని డాక్యుమెంట్ చేయించారని మొత్తం 28 గుంటల భూమిని కబ్జా చేసి 2023 లో రెండు గుంటలకు నాలా కన్వర్షన్ పెట్టి 28 గంటలకు పరారి అందులో నాలుగు రూములు అక్రమంగా మా భూమిలో కట్టించా రని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులు లింగంపల్లి నారాయణ ఇద్దరు కొడుకుల ఆవేదన.సర్వేనెంబర్ 100 లో 28 గుంటల భూమి మేము మా కుటుంబ సభ్యులు అమ్మకాలు జరుగుతే మా సంతకాలు లేకుండా నే ఎలా అమ్ముతామని అన్నారు. భూమికి సంబంధంలేని వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మా భూమిని కబ్జా పెట్టారని అక్రమంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వెల్లడించారు.ఈ భూమిని ఎవరు అమ్మారని అడిగామని ఏమైనా లింక్ డాక్యుమెంట్ ఉన్నాయా లేదా పరిశీలనకు రమ్మంటే ఎవరు రావట్లేదని బాధితులు లింగంపల్లి రఘుపతి హరి ప్రసాద్ పేర్కొన్నా రు.రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి గతంలో కూడా ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి అండదండలు ఉంటాయని ఇప్పుడు కూడా అధికార పార్టీ ఓ మంత్రి అండదండలతో ఈ వ్యవహా రం చేస్తున్నారని బాధితులు వాపోయారు.2022లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఆ నలుగురిపై పెట్టామని అప్పుడున్న ఏఎస్పి కేసును దర్యాప్తు లేకుండానే కేస్ క్లోజ్ చేశారని బాధితులు ఆవేదన చెందారు.రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి,బంగారు రజనీ ప్రియదర్శిని ఎంతో పేరు ప్రఖ్యాతు లు ఉన్నాయి.దళితులు మా భూమిని కబ్జా చేశారని రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి ఫ్లెక్సీ కట్టుకొని భూమిలో టెంట్ వేసుకొని బాధితులు కుటుంబ సభ్యులతో నిరసనలు తెలుపుతూ మీడియాతో మాట్లాడుతున్న విషయాలు గత మూడు నాలుగు రోజుల నుండి తెలిసిందే.ఇంత పేరు ప్రఖ్యాతులు ఉన్న రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి వారి కుటుంబ సభ్యులు ఎందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఎందుకు ఇవ్వడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.నిజంగా ఆ భూమిని కొనుగోలు చేస్తే మీడియా కు లింకు డాక్యుమెంట్లతో సహా ఎందుకు చూపించలేకపోతు న్నాడని ప్రజల్లో చర్చ జరుగు తుంది.రేణి హాస్పిటల్ లో వైద్యానికి వచ్చే వారికి నమ్మకం కలుగు తుందా?.రేణి హాస్పిటల్ అధినేత బంగారు స్వామి పేరుతో ఫ్లెక్సీ కట్టుకొని బాధితులు బహి రంగంగా నిరసనలు తెలిపిత రేణి హాస్పిటల్ పై ప్రభావం పడదా వైద్యానికి వచ్చిన ప్రజలకు రేణి హాస్పిటల్ అధినేత కుటుంబ సభ్యులతో భూకబ్జాలు చేయిస్తున్నాడని తెలిస్తే వైద్యాన్నికి వచ్చిన ప్రజలు నిరా కరించి వెళ్లిపోరా? అని పలువురు మాట్లాడుకుంటున్నారు.కరీంనగర్లో వైద్యం అంటేనే ఒక దందా అందులో ఈ భూకబ్జాలు చేస్తు న్నారని తెలిస్తే వైద్యానికి వచ్చే ప్రజలు నిబ్బరపోతారని ఆశ్చర్యా నికి లోనవుతారని వైద్యానికి వచ్చేవారు నిరాకరిస్తారని పలువురు విశ్లేషకులు విశ్లేషణ చేస్తున్నారు.వైద్యం ఒక దందా మరోవైపు పేదల దళితుల భూములు కబ్జాలు మరో దందాన అని రేణి హాస్పిటల్ యజమానిపై మండిపడుతున్నారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ భూతంధాలు చేయిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.హాస్పిటల్ అధినేత కొందరికి ఫార్చునర్ కారులో మనుషులను పెట్టి తిప్పుతున్నార ని బాధితులను అబ్జర్వేషన్ చేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని హాస్పిటల్ అధినేతకు చేరవేస్తారని ఇక్కడ చుట్టుపక్కల ఉన్న వారంతా వారి మనుషులేనని బాధితులు భయాందోళనతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉంటున్నామని డబ్బు ఉంటే ఏదైనా చేయొచ్చు అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.అని బాధితు లు అంటున్నారు.డబ్బులు లేక భూములు ఉంటే పెద్దల కన్ను భూమిపై పడి కబ్జా చేస్తారని డాక్టర్ల ముసుగులో బయటకు సేవ చేస్తున్నారని ప్రజలకు చూపిస్తూ మరొకవైపు భూ కబ్జాలు చేస్తూ కోట్లకు పరిగెత్తుతున్న వీరి వ్యవహారం చూసి ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని బాధితుల వెల్లడిస్తున్నారు.

## ఆలుమగల అనుబంధం



ఆలుమగల అనుబంధం
మెరుగైన సమాజానికి
దారి దీపం

ఆలుమగల అనుబంధం
జన్మ జన్మల సంబంధం
విధిరాతల పుణ్యఫలం
ఆలుమగల భందం
రెండు మనసులను ఏకం
చేసే సామాజిక మంత్రం
భావి సమాజ నిర్మాణ
తంత్రం

విశ్వసనీయతకు అడ్డ
వీడని బంధం ప్రేమ
ఆప్యాయత అనురాగాల
మేలి కలియిక

నమ్మకం సహనం
సహకారం
సమన్వయంతో కలగలిసిన
అందమైన జీవన
ప్రయాణం

ప్రేమ అనే నదిలో
కష్టసుఖాల నౌకలో
కలసి ప్రయాణం చేసే
ప్రయాణీకులుజి
అలక పలుకు కోపం
తాపం పరితాపం
పశ్చాత్తాపం పరిహాసం
పరస్పర అవగాహన
ఆర్థతల మేలి కలికయే
ఆలుమగల బంధం

అడుగులో అడుగులేస్తూ
ఒకరి నడకలో మరొకరి
నడక కనబడేదే
ఆలుమగల అనుబంధం

నమ్మకం అనే వలయంలో
కష్టాల కడలిలో తోడై ప్రతి
పనిలో ఒకరికి ఒకరు నీడై

సంసారంలో సహనం అనే
దీపంతో చీకటిని పారద్రోలి
జీవితాల్లో వెలుగులు నింపే
నిప్పు రవ్వలు

ఆకాశంలో మబ్బులు
వస్తూ పోతుంటాయి
కాని ఆకాశం శాశ్వతం
అలాగే ఆలుమగల
మధ్య బేధాభిప్రాయాలు
తెలెత్తుతాయి
కోపతాపాలు
ముంచెత్తుతాయి
కాని ఆలుమగల
సంబంధం శాశ్వతం

ఒకరి ఊపిరికి
మరొకరు ఊతమై
ఒకరి ప్రాణానికి
మరొకరు నేస్తమై
భౌతికంగా శరీరాలు
వేరైనా మానసికంగా
ఇరువురు ఒకటే
సంతానం సంపదలో
సమిష్టి భాగస్వాములై
కుటుంబ వ్యవస్థకు
పునాదులుగా నిలవడం
అపురూపం అద్వితీయం

ఒకరి కష్టాలు మరొకరు
పంచుకునే వారే
ఆలుమగలు
ప్రేమ అనే మంటలో
నవ్వుల తోటలో కలసి
నడిచే ఆలుమగల బంధం

ఒకరి కోసం మరొకరు
త్యాగం చేసే గొప్ప
త్యాగధనులుజి
సంతోషం అనే నక్షత్రం
వెలుగులో కష్టాలు అనే
మేఘాల పక్కన ఉన్నా
కష్టాలు పడి నడుమ


నడిచే వారే ఆలుమగలు

కాలాలు మారినా
కడవరకు కలిసివుండేది
ఆలుమగలే

అహం అక్రోషాన్ని
హాలాహలంగా ధరించే
శివపార్వతులే ఆలుమగలు

ఖర్మ జీవులు ధన్య
జీవులు ఆలుమగలే
కుటుంబ వ్యవస్థ
గౌరవానికి
ఆలుమగలే అంబాసిడర్లు
మమత సమత
మానవీయత
పూలతోటలో ఆలుమగలే
తోట మాలీలు
ఆలుమగల ఆత్మీయత
అనుబంధాలే మెరుగైన
సమాజానికి దారి దీపం
కావాలి.

**నేదునూరి కనకయ్య,**
**అధ్యక్షులు**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక**
**తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్:9440245771**



## మైమరపిస్తున్న 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ'

భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభలు ఈ నెల 2 నుండి 6 వరకు మధురైలో జరుగుతున్న తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా ఆయా కమ్యూనిస్ట్ నాయకుల కృషిని సూచిస్తూ వివిధ ప్రదేశాలలో ఆయా నాయకుల విగ్రహాలను ప్రతిష్టించడం మరియు పోస్టర్లను ప్రదర్శింపబడడం తద్వారా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆయా కమ్యూనిస్ట్ పార్టీల మహాసభలలో సర్వ సాధారణంగా కార్ల్ మార్క్స్,లెనిన్, ఫ్రెడరిక్ ఎంగెల్స్,జోసెఫ్ స్టాలిన్ వంటి తదితర కమ్యూనిస్ట్ నాయకుల భారీ చిత్రాలను ప్రదర్శిస్తారు.అయితే ఈ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభల సందర్భంగా రూపొందింపబడ్డ 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకట్టుకుంటూ మహా సభలకు మరింతగా వన్నె చేకూరుస్తూనే ఉంది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.పెట్టుబడిదారీ విధానాన్ని ఎదుర్కొం టూ ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అన్యా యాలు మరియు పోరాటాలను తొలగించడానికి కృషి చేసిన తోటి మానవుడిగా కార్ల్ మార్క్స్‌ను సందర్శకులకు పరిచయం చేసే సదుద్దేశంతో రూపొందింపబడిన 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ' ఈ మహాసభల సందర్భంగా విశేష ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో'కర పత్రాన్ని పట్టుకుని కుర్చీపై కూర్చున్న కార్ల్ మార్క్స్ యొక్క నిలువెత్తు విగ్రహాన్ని మహాసభల ప్రాంగణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద ప్రతిష్టించడం భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహా సభలకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. నాయకుడి దగ్గర ఉంచే టేబుల్‌పై కార్ల్ మార్క్స్ తన కాలంలో పట్టుకున్న కరపత్రాన్ని పోలి ఉండే భౌతిక కరపత్రాలను కూడా అందుబాటులో ఉంచడం అనేది ఈ విగ్రహానికి మరింతగా వన్నె తెచ్చిపెట్టింది.నాయకుడితో (కార్ల్ మార్క్స్ ) పాటు ఫోటోలు తీసుకోవాలనుకునే కార్యకర్తలు అక్కడ టేబుల్‌పై ఉంచే ఒక కరపత్రాన్ని కూడా ఎంచుకునే వెసులుబాటును కలిగి ఉండడం నిజంగా అత్యద్భుతంగా ఉంది అని చెప్పవచ్చు. 'మార్క్సిస్ట్ పార్టీ కార్యక్రమం మొత్తం ఒకే ఒక వ్యక్తి,ప్రపంచ కార్మిక తాత్వికశక్తి అయిన కార్ల్ మార్క్స్ కృషిపై ఆధారపడి ఉంది. అందువలన విగ్రహం వాస్తవికంగా మరియు ప్రజలకు దగ్గరగా ఉండాలని నాయకులు ఆకాంక్షిం చారు.అందుకు అనుగుణంగానే ఈ కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మను (విగ్రహాన్ని ) అత్యద్భుతంగా రూపొందించాను'అని ప్రముఖ చిత్రకారుడు మరియు కళాకారుడు వి.శరణ్ రాజ్ పేర్కొనడాన్ని ప్రత్యే కంగా గమనించవచ్చు.అన్ని శ్రమలు ఏకమవుతాయి'అనే పదాలు కరపత్రంపై ముద్రించబడి ఉండడాన్ని ప్రత్యేకంగా గమనించ వచ్చు.కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మను సునిశితంగా పరిశీలిస్తే నాయకుడు (కార్ల్ మార్క్స్ ) అనుభవించిన భావోద్వేగాలను తిరిగి రేకెత్తిస్తాయి'అని ఘంటా పథంగా చెప్పవచ్చు.ఈ విగ్రహానికి ప్రాణం పోయడానికి ఫైబర్‌గ్లాస్ పదార్థాన్ని వినియోగించినట్లు చాలా సృష్టంగా గమనించవచ్చు. ఆ మైనపు బొమ్మని 'నిజంగా కార్ల్ మార్క్స్' అనే రీతిగా కళాకారుడు వి.శరణ్ రాజ్ రూపొందించడం ఆయనలోని కళా ప్రతిభకు తార్కాణంగా నిలుస్తుంది.అంతి మంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభల సందర్భంగా రూపొందింపబడిన కష్టజీవుల తత్వవేత్త కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ చూపరులను ఎంతగానో ఆకట్టుకొని నిజమైన కార్ల్ మార్క్స్ గాను మైమరపింప జేస్తూ 'గతం - వర్తమానంల మధ్య సాగే నిరంతర సంఘర్షణలకు ప్రతీకగా నిలిచింది' అని చెప్ప వచ్చు.



**జె.జె.సి.పి.బాబూరావు**
**రీసెర్చ్ స్కాలర్**
**సెల్:94933 19690**

### 2008 డీఎస్సీ అభ్యర్థుల తరపున

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

### -2008 డిఎస్సి సాధించిన ఉపాధ్యాయ బృందం.



కరీంనగర్ టౌన్:ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు ఇచ్చినందుకు డీఎస్సీ 2008 ఉపాధ్యాయులు శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా 2008 డీఎస్సీ సాధించి న ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలనే సంకల్పంతో 2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి నిరు ద్యోగుల పట్ల ఉన్న విజన్ కు నిదర్శనం అన్నారు.ఉపాధ్యా యులు సమాజ నిర్మాణ శిల్పులని వీళ్ల వల్లే రాష్ట్ర భవిష్యత్తు మారు తుందని నమ్మి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్లు నమ్మి ఉద్యోగాలు కల్పించారని అన్నారు ఈ విజయం సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులైన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్లతో పాటు మంత్రివర్గానికి దక్కుతుందని సభ్యులు అన్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుండి ఉద్యోగ భద్రత కల్పించేందుకు నిరుద్యోగ యువత కు న్యాయం చేకూర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు అందుకే ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఈరోజు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్ర మంలో డీఎస్సీ 2008 ఉపాధ్యా యులు తిరుపతి చిరంజీవి రాజేంద్రప్రసాద్ వేణుగోపాల్ రెడ్డి సంపత్ అనురాధ శేఖర్ అన్నపూర్ణ జమ్లా తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ దేవతల ఆలయాలలో

## కుమ్మరులను పూజారులుగా నియమించాలి




హైదరాబాద్:ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

గ్రామీణ సంస్కృతి సంప్ర దాయాలు సహజవనరులు 'పర్యావరణ పరిరక్షణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కుమ్మర కులస్తులను గ్రామదేవతల ఆలయాలైన పోచమ్మ 'మైసమ్మ 'పోలేరమ్మ గుడుల్లో పూజారులుగా నియమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్రతెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ఒకతీర్మానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంతరెడ్డి కు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం హైదరాబాద్లో తెలంగాణ కుమ్మర సంఘం 880/214రాష్ట్ర శాఖ కార్యాలయంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ రాష్ట్ర శాఖ కార్యవర్గ అత్య వసర సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అధ్యక్షతన జరిగింది.గ్రామీణ సంస్కృతి ఆధ్యాత్మికత 'సాంప్రదాయాల రక్షణలో కుమ్మర్ల పాత్ర అనే అంశపై సమావేశం జరిగింది.ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్లక్ష్యంవల్ల చాలా గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాలు నిరాద రణకు గురికావడం విచారకరం గ్రామ దేవతల ఆలయాల్లోబహుజ నుల్లో భక్తిభావాన్నిపెంపొందించం డంలో కుమ్మర్లుబహుముఖ పాత్ర పోషిస్తారు.గ్రామ దేవతల గుడుల్లో పూజారులుగా పనిచేస్తున్న కుమ్మర్ల సామాజిక 'ఆర్థిక స్థిగతులు మెరుగు పరచడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్రతీర్మానించింది. రాష్ట్రదేవాధాయ శాఖ కుమ్మర్లను గ్రామ దేవతల ఆలయాల్లో పూజా రులుగా నియమించాలి.వారికి పూజారులుగా గుర్తిస్తూ గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ప్రభుత్వం ఉచిత విధ్య' వైద్య' గృహ వసతి సౌకర్యా లు కల్పించాలి.మట్టిపాత్రలఉత్పత్తితోగ్రామీణ సంస్కృతిని పర్యావరణాన్ని రక్షిస్తూప్రజారోగ్యాసంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కుమ్మర కులస్తుల సామాజిక ఆర్థిక వికాసానికి దోహద పడే చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ నర్సరీల్లో కుమ్మర్లు తయారు చేసిన మట్టి తొట్టీలు పూలతొట్టీలు వాడేట్లు ప్రభుత్వం జీఓ జారి చెయ్యాలి.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు'నేదునూరి కనకయ్య' రాష్ట్ర శాఖ 'ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు' మలికంటి సిద్ధయ్య రాష్ట్ర లీగల్ అడ్వైజర్ 'మలికంటి వెంకన్న 'టి' యాదగిరి' ఉపాధ్యక్షులు'శ్యాం సుందర్' ఎలగందుల వెంకన్న' ధరిణీధర్ 'రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి శంకర్' రాష్ట్ర కోశాధికారి'నమిలకొండ ప్రభాకర్ మేధావుల విభాగం కన్వీనర్ డాక్టర్ వాసరవేణి పరుశు రాం.కే కృష్ణ తదితరులు పాల్గొ న్నారు.భవిష్యత్తులో ప్రభుత్వాలు కుమ్మర్ల ను దేవాద పూజారులుగా నియ మించే అవకాశం ఉంది.నేటి పరిస్థితులకు అనుగుణంగా షోడశ ఉపచార పూజా విధానంలో శిక్షణ పొందివుంటే అవకాశాలు అందిపు చ్చుకొని ఉపాది పొందవచ్చని కుమ్మర కులస్తులు పూజా విధానం లో శిక్షణ పొందాలని విజ్ఞప్తి చేశారు.




## బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

### -ఏడుగురు అరెస్ట్, 9 మంది ఫరారి, 56000/- నగదు, 34 బైకుల స్వాధీనం

### వివరాలు వెల్లడించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ ఏప్రిల్ 04:(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈజీ మనీ కి అలవాటు పడ్డ యువత అడ్డదారులు తొక్కుతూన్నారు. ఈ వ్యసనానికి బానిసలై బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్లపై పోలీస్ లు సీరియస్ గా దృష్టి సారించి బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేశారు.. వీరిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఏడుగురిని అరెస్టు చేయగా మిగిలిన 9 మంది పరారీలో ఉన్నారని వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం వివరాలను వెల్లడించారు. నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భారతీరాణి కాలనీలో నివసిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్, షేక్ నదీమ్, షేక్ జునైద్, షేక్ రెహాన్, ఆర్మూర్ కు చెందిన గట్టడి వడ్ల గౌతమ్, దయాల్ సునీల్, జాజు రంజిత్ లు గత కొన్ని రోజులుగా మొబైల్ ఫోన్లలో బెట్టింగ్ నిర్వహిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నాందేడ్ జిల్లాకు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించి మాస్టర్ గా ఉంటున్నాడని, ఇతనిపైన మరొక ఏజెంట్ సూపర్ మాస్టర్ గా ఉంటూ తమ కింద ఏజెంట్లను నియమించుకొని యూజర్ ఐడి పాస్వర్డ్ ఇస్తారన్నారు. ఈ ఏజెంట్ల కింద వీలైనంతమందిని బెట్టింగ్ కూపిలోకి లాగి ఒక్కొక్కరికి యూజర్ ఐడి పాస్వర్డ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో చేరే వ్యక్తులకు డిపాజిట్ గాని,విత్ డ్రా కు గాని అవకాశం ఉండదని తెలిపారు. యూజర్స్ డబ్బులు ఏజెంట్ కు ఇస్తే యూజర్ అకౌంట్లో డబ్బులను ఏజెంట్ డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. అప్పుడు యూజర్కు ఆ డబ్బులు తమ అకౌంట్లో కనబడతాయని అట్టి డబ్బులను విత్ డ్రా చేయాలంటే ఏజెంట్ కు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఈ బెట్టింగ్ల ద్వారా దాదాపు 1000 మంది వరకు అమాయక వ్యక్తులను వలలోకి దించారన్నారు. మాస్టర్ నుండి ఏజెంట్ కు ఏడు శాతం కమిషన్ వస్తుందని ఈ కమిషన్ కు ఆశపడి వివిధ ఐడి లు క్రియేట్ చేసి అమాయక ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులను దోచుకున్నారన్నారు. సుమారుగా 5000 వరకు ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు తెలిపారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించి డిక్నీక్సచ్. కామ్, అల్పేనేలెక్సుచ్. కామ్, 11 క్స గేమ్, జీబీట్స్ 5673.కామ్, పరిమటెహిన్. కామ్, వెల్ బెట్ 7.కామ్, విప్ 777,కామ్, అప్. భారత్.మట్కా. కామ్, లాంటి సైట్స్ ని ఏజెంట్ కి వివరించి అందులో నుండి డిక్నీక్సచ్. కామ్, అల్పేనేలెక్సుచ్. కామ్ సైట్లను ఎంపిక చేసి బెట్టింగ్ కు సంబంధించిన వ్యక్తులకు యూజర్ ఐడి పాస్వర్డ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరి వద్దనుండి 56 వేల రూపాయల నగదు, 9 సెల్ ఫోన్లు, రెండు బ్యాంక్ పాస్ బుక్కులు, ఒక క్రెడిట్ కార్డ్, ఒక డెబిట్ కార్డ్, 34 ద్విచక్ర వాహనాలు స్వాధీనపరుచుకున్నామన్నారు. నేరస్తులను చాకచక్యంగా పట్టుకోని బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు చేసిన పోలీస్,టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రివార్డులు ఇచ్చి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

## పెండ్లి కి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ను ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు



ఎల్లారెడ్డి ఏప్రిల్04 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ న్ని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా తమ్ముని కుమార్తె కంచర్ల రసజ్ఞ వివాహానికి ( ఈనెల 13వ తారీకు) రోజున పెళ్లికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి , జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకృష్ణ గుప్తా, ఎల్లారెడ్డి మరియు కామారెడ్డి జిల్లా పాత్రికేయులు రాచకొండ రవీందర్ గుప్త (జై బాబా),మిసంపల్లి కాంగ్రెస్ నాయకులు ఎగుల వెంకటేశం, ఆర్యవైశ్య మహాసభ పిఆర్ఓ కొండ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ.

ఎల్లారెడ్డి ఏప్రిల్04 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి మరియు మెల్ల కుంట తండా లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినా తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ అని అందులో భాగంగా తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇవ్వటం దేశంలో నే మొట్ట మొదటి రాష్ట్రం అని అన్నారు.ఈ పథకానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు మెల్ల కుంట తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల,నాయకుల ప్రజల తరుపున పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లచ్చ గౌడ్, కొర్ర వసురము, వర్జినాయక్, నరసింహులు,రామావత్ వసురా%శీ%, బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల పై రైతులకు అవగహన



మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి పోలీస్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో సారంగపల్లి గ్రామంలో శుక్రవారం రోజున నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ,పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా మండల వ్యవ సాయ అధికారిని కిర ణ్మయి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు.కౌలు రైతులు ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతిం టుందని ఈ నకిలీ విత్త నాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడి తే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదని ప్రజలకు సూచించారు.అనంతరం మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ మాట్లా డుతూ నకిలీ పత్తి విత్త నాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమా చారం అందినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని హేచ్చరిం చారు.ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబం ధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగు తుందని అన్నారు. గ్లైపో సిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్త నాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రాజే శ్వర్, మండల వ్యవ సాయ అధికారిని కిర ణ్మయి, ఏఈఓ తిరు పతి , ఏఎస్ఐ మజీద్ తో పాటు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



ఎల్లారెడ్డి ఏప్రిల్04 తెలంగాణ వాణి ప్రతినిధి

నాగిరెడ్డి పెట్ మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ విమల భర్త లక్ష్మయ్య బుధవారం అనారోగ్యం తో మృతి చెందడంతో శుక్రవారం నాగిరెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ విమల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంతో ఉండాలని సూచించారు.%జుఖఎం% డైరెక్టర్ సిద్ధిరాంరెడ్డి సత్యం సెట్ నాగరాజ్ బాలాగౌడ్ ఎల్లయ్య నాయకులు ఉన్నారు.,.

## నిరుపేద కుటుంబానికి సరుకుల పంపిణి



మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి విలేకరి

మందమర్రి సీనియర్ పాత్రికేయులు బొడ్డు రవి వాల్మీకి వర్ధంతి సందర్భం గా ప్రజా సేవా వెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో రామ కృష్ణా పూర్ లోని నిరుపేధ కుటుంబానికి చెందిన అట్కపురం రాజాం రాజే శ్వరి దంపతులకు శుక్ర వారం బొడ్డు రవి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిత్య వసర సరుకులను అందజేశారు.అనంతరం మందమర్రి పట్టణ అధ్య క్షుడు నంది పాట రాజకు మార్ మాట్లాడుతూఎవరివైన పెళ్లి రోజులు కానీ పుట్టిన రోజులు ఉన్న ప్పుడు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సంప్రదించిన ట్లయితే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా బొడ్డు రవి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో. సొసైటీ సభ్యులు జావిద్ పాషా, ఖాజా భాయ్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం




మందమర్రి టౌన్ ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి ఏరియా జనర ల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో లో జి.ఎం జి.దేవేందర్ అధ్య క్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మందమర్రి ఏరియా లో ని జి.ఎం కార్యాలయంలో ఏరియా సర్వే ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఉజ్వల్ బందోపాధ్యాయ తో పాటు కేకే %-%5 గని మేనేజర్ గా విధులు నిర్వ హించిన ప్రవీణ్ విఫటిక్ ఏరియా నుండి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియా జన రల్ మేనేజర్ జి.ఎం జి.దేవేందర్ ఉన్నతాధికా రులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా జి.ఎం మాట్లా డుతూ, ప్రతి ఒక్క అధికా రికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివా ర్యం అని అన్నారు, ఈ సందర్భంగా ఉజ్వల్ బందోపాధ్యాయ, ప్రవీణ్ విఫటిక్ గారు మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరి యా సేఫ్టీ ఆఫీసర్ రవీం దర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జనరల్ మేనేజర్ కార్యాలయం మరియు అన్ని గనుల, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ. డి లు, అధికారులు, పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీ లో బిసి కులా గణన చేపట్టాలని డిమాండ్




ఆదిలాబాద్, ఏప్రిల్ : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈ నెల 02/04/2025 మంగళవారం రోజు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఆవరణలో బత్తుల సిద్దేశ్వర్ పటేల్ జక్కని సంజయ్ కుమార్ లు దేశ వ్యాప్తంగా వెంటనే బిసి కులా గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు పూర్తి మద్దతు తెలిపి వారికి సంఘీభావం ప్రకటించి మీడియాతో మాట్లాడిన ఆదిలాబాద్ వామపక్ష మరియు ప్రజా సంఘాల నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనలా మల్లేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, సిపిఐ.ఎం. ఎల్ న్యూ డిమోక్రాసి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకట్ నారాయణ, సిపిఐ. ఎం. ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు భామన్ జగన్, అంబేద్కర్ సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్శనలా నగేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, రైతు నాయకులు కొండా రమేష్, ఈశ్వర్ దాస్ లు ఉన్నారు.



## రేషన్‌కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ అవసరం లేదు

ఆదిలాబాద్, ఏప్రిల్ : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ను నూతనంగా ప్రారంభంచడం జరిగందని ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధంచిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా తో కలసి రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాజీవ్ యువవికాసం పథకం కింద దరఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరిపోతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. దరఖాస్తు గడువును ఈ నెల 14 వ తేదీ వరకు పొడగించడం జరిగిందనీ వివరించారు. మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ అన్నారు

మండల, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని, అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డి. ఆర్. డి. ఓ., ఈద్ ఈ. డి. ఎస్. సి.కార్పొరేషన్ అధికారులు నోడల్ అధికారులుగా ఉన్నారని , బ్యాంక్ మేనేజర్లు ఈ కార్యక్రమం పై ఒరియంటేషన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.జిల్లా టార్గెట్ 5, 02, 255 సబ్సిడీ 6230.52బ్యాంక్ లోనూ 1654.49 ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,, ఈ. డి, ఎస్. సి కార్పోరేషన్ మనోహర్, సీఈఓ, డీపీవో, బ్యాంక్ అధికారులు, సంభందిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భజలాల రీచార్జ్ కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షా సమావేశం



ఆదిలాబాద్, ఏప్రిల్ : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

ఇందిరమ్మ ఇళ్లు, భూగర్భజలాల రీచార్జ్ కార్యాచరణ ప్రణాళిక పై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఎ పీవో ఖుష్బూ గుప్తా తో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్ట్లో ఉన్న పనుల వేగాన్ని పెంచడానికి ముఖ్యంగా బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇండ్లకు తక్షణమే డబ్బు చెల్లింపులు జరుగుతాయని, ఈ దిశగా అధికారులు వేగం పెంచాలని ఆదేశించారు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం బేస్ మెంట్ ఏరియా 400 సాఫ్ట్ కంటే ఎక్కువ గాని, తక్కువ గాని, ఉండకూడదని, సిమెంట్ ఇటుకల తోనే గోడలు నిర్మించుకోవాలని, లోకల్ ఇటుకలు వాడకూడదని అన్నారు.నిరుపేద లబ్ధిదారులు బేసెమెంట్ నిర్మించుట కొరకు ఎస్. ఎహ్. జి.గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అందుకు డి. ఆర్. డి. ఓ. చర్యలు చేపట్టాలని తెలిపారు.మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామాలల్లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు 20 నుండి 30 బేసెమెంట్ లు నిర్మించాలని, ఏఈ లు ఫొటో అప్ లోడ్ చేయాలనీ అన్నారంఇందిరమ్మ ఇండ్లు అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్ట్ అని దీనిని విజయవంతంగా పూర్తి చేసేందుకు పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి డబ్బులను నాలుగు విడతల్లో మంజూరు చేయడం జరుగుతుందనీ , మొదటి విడత చెల్లింపులు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు రూ. 1 లక్ష అందించాల్సి ఉంటుందని, అలాగే ఇండ్ల వివరాలు హౌసింగ్ విభాగానికి పంపితే.. వెంటనే ఆ చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంకా ప్రారంభం కానీ చోట త్వరగా ప్రారంభించాలని, మెస్త్రీలను ఒక్కొక్క మండలం నుండి కొంత మందిని తీసుకొని వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు.మోడల్ విలేజ్ నిర్మాణ పనులు జూన్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరోని కే గ్రామంలో సవారి బంగ్లా ప్రారంభోత్సవంలో పాల్గొన్న సామ రూపేష్ రెడ్డి.



బేలా, ఏప్రిల్ : 04 ( తెలంగాణ వాణి)

ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని కరోనీ కే గ్రామంలో మాజీ సర్పంచ్ రాందాస్ తన సొంత నిధులతో పాటు,దాతల సహకారంతో వచ్చిన మరికొన్ని నిధులతో నిర్మించిన సవారి బంగ్లా ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే సవర్ల పండుగను తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా జరుపుకుంటారని ఆయన అన్నారు.ఈ పండుగను ముస్లింలతో పాటు ముఖ్యంగా వారి కంటే హిందువులు కూడా ఎక్కువగా జరుపుకోవడం వారి భక్తిశ్రద్ధలకు నిదర్శనం అని పేర్కొన్నారు.ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఇందులో గ్రామస్తులు రాజు,నాగేష్,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

-అబ్రహం మాదిగ

జహీరాబాద్/టౌన్:ఏప్రిల్04(తెలంగాణ వాణి ప్రతినిధి)జహీరాబాద్ నియోజకవర్గంలో దండోర ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించి అమరులైన మాదిగ అమరవీరులకు జహీరాబాద్ లోని స్థానిక అతిథి గృహంలో 'ఉల్లాస్ మాదిగ' ఎమ్మార్పిఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన ముప్పై యేండ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడం హర్షనీయమన్నారు. యావత్ మాదిగ జాతి మందకృష్ణ మాదిగ కి ఋణపడి ఉంటుందని అన్నారు. మాదిగ జాతి విజయం సాధించిన ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో పనిచేస్తూ అమరులైన(అమృత్,ప్రకాష్,రవీందర్, బాలరాజ్,మొల్లప్ప,భూమన్ మధు,పద్మారావు) ఉద్యమ వీరులకు నివాళులు అర్పించడం మాదిగ బిడ్డలుగా మన నైతిక బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఎంతో మంది త్యాగాలు ఉద్యమాన్ని విజయ తీరాలకు నడిపించాయని అన్నారు. వారు ఉద్యమమే ఊపిరిగా జీవించారని వారి స్ఫూర్తి, త్యాగం, అమరత్వం చిరస్మరణీయంగానిలిచిపోతుందని కొనియాడారు.ఈ ముప్పై యేండ్ల కాలంలో ఎమ్మార్పిఎస్ఉద్యమంలో జహీరాబాద్ నియోజకవర్గంలో పనిచేస్తూ చనిపోయిన మాదిగ అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన కుటుంబాల వివరాలు సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కూమార్ ఎంజేఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,అరుంధతి సంఘం నాయకులు రాంచందర్, జె జైరాజ్ ఎమ్మెఎస్పి నాయకులు జైరాజ్,పద్మారావు ఆయా మండలాల అధ్యక్షులు టీంకు మాదిగ,మైకల్ రాజ్, రవికుమార్, నిర్మల్,మాదిగలు మరియు నాయాకులు సుకుమార్, శ్రీనివాస్,అజయ్,సుధాకర్,సునీల్,కిట్టు,అనిల్,పవన్,దయానంద్,ప్రశాంత్,రమేష్,షాలేం,సుదీష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సైదాపూర్ : ఏప్రిల్ :4 (తెలంగాణ వాణి విలేకరి )

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు జల్ల శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దూరి రజిత రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చంద్రయ్య చేతుల మీదుగా గ్రామంలోని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు మహ్మద్ గౌసియా 12 వేల రూపాయలు మహమ్మద్ రేసిమ 20000 వేల రూపాయలు బద్దిపడిగే సంజీవరెడ్డికి 60000 వేయిలు రూపాయలు గౌరవేని మమత 35000 రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుంది అని పేద ధనిక బేధము లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అండగా ఉంటుంది అని తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మద్దూరి రజిత రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి పెద్ద సంపత్ రెడ్డి, గుర్రాల లింగారెడ్డి, గొల్లపల్లి సంపత్,రమేష్,గౌరవేణి వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి కలిసిన ఎమ్మెల్యే



జగిత్యాల: ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)

కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను వారి కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారితో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు.జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అవృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకంగా ఉందని, మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనతో డిపిఆర్ తయారు చేయడం జరిగిందని, పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు.పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాణిక్ రావు'ను కలిసిన మైనార్టీ యువకులు




జహీరాబాద్/ఝరాసంగం:ఏప్రిల్04(తెలంగాణ వాణి ప్రతినిధి)

జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల పరిధిలోని తుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ యువకులు ఎమ్మెల్యే మాణిక్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఈద్ ముబారక్ చెప్పారు.మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యేను కలిసిన వారు జావీద్, సలీం, హుస్సేన్, మల్ రెడ్డి, నిజాం, మౌలానా, ఖదీర్, హాసాన్, తదితరులు ఉన్నారు.

## అజాగ్రత్తగా వాహనం నడిపిన కేసులో నిందితుడికి ఏడాది జైలు

జగిత్యాల: ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)

సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కసాది చంద్రయ్య అనే వ్యక్తి గొర్రెలు కస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.2017, ఫిబ్రవరి 14 న రోజున ఉదయం గొర్రెలను మేపుకొని సాయంత్రం 7 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కోనాపూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ దేవాలయం వద్దకు వచ్చేసరికి సారంగాపూర్ వైపు నుండి వస్తున్న యం హెచ్ 12 సి కే 4931 అనే క్వాలిస్ వాహన డ్రైవర్ సంతోష్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు నుండి వెళుతున్న గొర్రెలను డీకొట్టగా సంఘటన స్థలంలో 12 గొర్రెలు మరణించగా మరికొన్ని గొర్రెలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి.ఈ విషయం గురించి కసాది చంద్రయ్య సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ రణధీర్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీ వినీల్ కుమార్ సెకండ్ అడిషనల్ నిందితుడికి 1 సంవత్సరం జైలు శిక్ష,5000 వేల రూపాయల జరిమాన విధిస్తూ, బాధితుడికి 1,00,000 వేల రూపాయల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం -విప్,అడ్లూరి



ధర్మారం :ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి విలేకరి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మేడారం రేషన్ దుకాణాల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు..అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలకులు అరాచక పాలనకు చరమగీతం పాడే విధంగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజలఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనను కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తినే బియ్యాన్ని రాష్ట్ర ప్రజలు అదే బియ్యం తినాలన్న సంకల్పంతో ఒక్కో రేషన్ కార్డు పై ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లక్ష్మణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సరఫరా, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ప్రజలకు సన్నబియ్యం అందించాలన్నకనీస ప్రయత్నం కూడా చేయలేదని దుయ్యబట్టారు, ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవారికి రేషన్ కార్డులు త్వరలో అందించనున్నట్లు తెలిపారు.బట్టి విక్రమార్క ధర్మారం మండల పర్యటనలో మండలానికి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి మేడారం గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగిందని ఆ మేరకు మేడారం గ్రామాభివృద్ధికి సాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి తెలిపారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ జరగనున్నదని రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు ప్రారంభమైందని దరిద్రరేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించిన ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లవుడియా రూప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, తహశీల్దార్ ఎండి వకీల్, ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, కొత్త నరసింహులు, కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, రామడుగు గంగారెడ్డి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు దొనికెని తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం గ్రామస్తుల తిప్పలు



సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 04,(తెలంగాణ వాణి ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని డోంగ్ బాన్సువాడ గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రమైంది. భూగర్భ జలాలు అడుగంటడంతో, త్రాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు చెడిపోయి 15 రోజులు గడుస్తున్న పట్టించుకోని పంచాయతీ అధికారులు. పలుమార్లు చెప్పినా సమస్య పరిష్కరించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సమీపంలోని పంట పొలాల్లో నుంచి నీళ్లను తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. డోంగ్ బాన్సువాడలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న,సమస్య తీవ్రంగా ఉండి మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే, అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టకుండా కేవలం కార్యాలయాలకే పరిమితమై సమీక్షలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని, అధికారులు చెప్పినప్పటికీ దానికి, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితికి పొంతన లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఎక్కడ చూసినా తీవ్ర నీటి ఎద్దడితో త్రాగునీటి సమస్య తలెత్తినా అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెట్టినట్లు ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి,కనీసం ట్యాంకర్ల ద్వారా నీరందించినా కొంతలో కొంతైనా ఉపశమనం కలుగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా మంచినీళ్లు అందించండి మహాప్రభో అంటూ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు



రాజాపేట: ఏప్రిల్ 04(తెలంగాణ వాణి విలేకరి)

హెచ్ యు సి భూముల్లో చెట్ల నరికివేత పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని, దుంకుడు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్ కు చెంపపెట్టు లాంటిదని రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రభుత్వం వైఫల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామం. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి చట్టానికి అతీతంగా పనిచేస్తుందని ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వీడి అక్కడి జీవనవైవిధ్యాన్ని కాపాడాలని అన్నారు. హెచ్ సి యు భూములను కాపాడుకోవడానికి ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు అధ్యాపకులకు పర్యావరణ పరిరక్షణ సంఘాలకు మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలకు మరియు తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## మీ వెంట నేనుంటా...

### మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




హుస్నాబాద్, ఏప్రిల్ 04
తెలంగాణ వాణి రూరల్ ప్రతినిది

హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం విద్యార్థినులకు వార్షిక శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రకాల మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందనిప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందనిఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ లు చేపట్టి వారిలో ఉన్న అసంతృప్తి తొలగించిందనిఅన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచండి..మీకు వెన్నంటే నేనుంటా అంటూ భరోసా ఇచ్చారు,ప్రతి గ్రామంలో తల్లిదండ్రులను కలిసి ఉపాధ్యాయులు వారికి ఒక భరోసా ఇవ్వాలన్నారు,పది మంది ఉపాధ్యాయులు ముప్పై మంది విద్యార్థులు ఉంటే అసహేతుకంగా ఉంది కాబట్టి విద్యార్థుల సంఖ్యను పెంచి పోటీతత్వాన్ని పెంచేలా శ్రమ పడండి.. మీతో పాటుగా నేనుకూడా వస్తా అన్నారు,అందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చిన వాళ్ళమే కాబట్టి ఉపాధ్యాయులు ఎన్నో ట్రెయిన్డ్ పరీక్షలు రాసి వచ్చారు, ప్రభుత్వం ఇంత మౌలిక వసతులు కల్పిస్తున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది రేపు తెలంగాణ భవిష్యత్ కి మీరే ఆస్తి అందరూ బాగా చదువుకోవాలి మీ తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడం లింగ మూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ కమిషనర్,నాయకులు చిత్తారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు మానవియ కోణంలో స్పందించాలి

### తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




జగిత్యాల: ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు మానవియ కోణంలో స్పందించి వారి అభ్యున్నతి కి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అభివృద్ధి సంక్షేమ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారుఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులకు ఐ.డి.ఓ.సి వద్ద అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత సాదరంగా స్వాగతించారు. పోలీసు వారిచే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలనుఅడిషనల్ కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో సబ్ ప్లాన్ నిధులు పూర్తి గా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ తప్పకుండ పాటించాలని అన్నారు. వారి అభ్యున్నతి కి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు..ఎస్ సి, ఎస్ టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్ సి, ఎస్ టి లకి సంబదించిన భూములపై కేస్ లు త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ చట్టం పై అధికారులు ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్ ఐ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ ఐ లు పౌరహక్కుల దినోత్సవం కి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు.ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టాన్ని అమలు కు కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు.గాదేపల్లి పరిధిలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించారాని, ఆ భూములను పరిరక్షించాలని కోరారు.మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా చట్టాన్ని తూచ తప్పకుండ పాటించాలని కోరారు. ప్రయివేట్ విద్యా సంస్థలలో పేదలకు 25 శాతం సీట్ల ను ఖచ్చితంగా కేటాయించాలని అన్నారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి అశోక్ కుమార్, ఆర్డివో లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ డి.ఏ.సి.పిలు రఘు చందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

సైదాపూర్: ఏప్రిల్:4 (తెలంగాణ వాణి విలేకరి )



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామంలో జర్నలిస్టు మహమ్మద్ రఫీ గారి మేనకోడలు అజ్మీన్ మెహరూన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరియు జరుపుకోవాలని చిన్నారి తల్లిని ఆశీర్వదించారు అమ్మ ఆఫ్రినా అమ్మమ్మ అభేదా బేగం తాతయ్య మహమ్మద్ హుస్సేన్ మేనమామ మొహమ్మద్ రఫీ పిన్నిలు మా ఫ్రీ నా రేష్మ బాబాయ్ అన్ను కుటుంబ సభ్యులు చిన్నారి తల్లిని ఆశీర్వదించారు



## సీతారామచంద్రస్వామి మహోత్సవం

### - ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

కరీంనగర్ లో "అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి" ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి ఎదుర్కోలు మహోత్సవం. శుక్రవారం నిర్వహించారు.రాముడు ధర్మానికి ప్రతీకని, చక్కటి పరిపాలనకు నాంది అని స్వామి మరియ స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన, చూసినా, విన్నా , ప్రచారం చేసినా అన్ని రంగాలలో విజయం సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక క్రిస్టియన్ కాలనీలోని వారి స్వగృహంలో సప్తగిరి కాలనీలోని కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహింపబడుతున్న వసంతోత్సవాలలో భాగంగా వారి స్వగృహంలో పరివారంతో కలిసి ఏర్పాటు చేసినటువంటి సీతారామచంద్ర స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక కళ్యాణార్థమై శ్రీరాముడు ఉద్భవించాడని మరియు ప్రజల రక్షణకై ఎల్లప్పుడూ ఉంటాడని మరియు స్వామివారి పూజా కార్యక్రమాలు చేసిన వారికి సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి ఎదుర్కోలు మహోత్సవాన్ని చాలా ఘనంగా, శోభయమానంగా వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రృత్తంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రతి ఒక్కరూ రామ నామాన్ని జపించాలని మరియు ధర్మాన్ని పాటించి అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో హత్యకేసు నిందితుడి అరెస్ట్




జహీరాబాద్/టౌన్:ఏప్రిల్04
(తెలంగాణ వాణి ప్రతినిధి)

జహీరాబాద్‌లో మహిళను హత్య చేసిన నిందితుడు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో పత్రిక ప్రకటన లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి వివరాలు వెల్లడించారు.సత్యారం రమేశ్ అనే వ్యక్తి చిలమామిడి గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మితో సహజీవనంచేస్తున్నాడు. అయితే,అతని ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో లక్ష్మి అతనికి దూరమైంది.కోపోద్రిక్తుడైన రమేశ్,తొలుత ఆమెపై పెట్రోల్ పోసి దాడి చేయడానికి ప్రయత్నించగా, స్థానికుల కారణంగా అది విఫలమైంది.తర్వాత,ఆమె ఇంటికి వెళ్లి గొడవ పెట్టుకొని,ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో తలపై కొట్టి ఆమెను హత్య చేశాడు.అనంతరం మృతురాలి సెల్‌ఫోన్ తీసుకొని అక్కడి నుంచి పారిపోయాడు.పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు.జహీరాబాద్ బస్టాండ్ వద్ద హైదరాబాద్‌కు పారిపోడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, సమర్థవంతంగా చర్యలు తీసుకుని అతడిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరిచామని తెలిపారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్సై కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.!



కోహెడ:ఏప్రిల్ 04(తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నాగ సముద్రాల మోడల్ స్కూల్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్కూల్ లో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని హామీ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించరు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే మూడు అంశాల పై పట్టు ఉండాలి స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి రైటింగ్ స్కిల్స్ ఉండాలి డ్రాఫ్ట్ బాగ రాయగలగాలి సమస్య వచ్చినప్పుడు ఎలా ఉండాలి అని సమయస్ఫూర్తి కలిగి ఉండాలిఅబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని వాటిని నిజం చేసుకోండిస్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామికంగా అహింసా పద్ధతిలో ఉద్యమాన్ని నడిపిన బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాం విగ్రహాల నుండి మనం స్ఫూర్తి పొందాలి అది మనం సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడుతుంది దానిని భవిష్యత్ జీవితానికి లక్ష్యాన్ని నిర్దేశించుకోని ముందుకు పోవాలి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేస్తున్నాం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 32 మండలాలకు 29 మోడల్ స్కూల్స్ తెచ్చిన మోడల్ స్కూల్ లో సమస్యలు అన్ని పూర్తి చేస్తాం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తాం గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురండి లేదంటే మా దృష్టికి తీసుకురండి.మీ తల్లిదండ్రులు కష్టపడుతున్నారు.వారి ఆకాంక్షలకు అనుగుణంగా కష్టపడి చదువుకోండి చరిత్ర తెలుసుకోండి దేశంలో రాష్ట్రంలో పెద్ద పెద్ద వాళ్ళు అంత ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే టీచర్ల సమస్యలు పరిష్కారం చేశాం బదిలీలు ప్రమోషన్ల చేపట్టాం.ప్రజాస్వామ్యం రాజ్యాంగం స్వాతంత్ర్య చరిత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సైన్స్,సామాజిక స్పృహ ప్రతి దానిపై మీకు అవగాహన ఉండాలి విద్యార్థులకు ప్రతి రోజు జరుగుతున్న జాతీయ అంతర్జాతీయ అంశాల పై ప్రతి రోజు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి స్కూల్ లో మధ్యాహ్న భోజనం పై ఎప్పటికప్పుడు పరిశీలించాలి నాణ్యమైన భోజనం అందించాలి స్కూల్ లో కొత్త ఫ్యాన్స్ పెడుతున్నాం.స్కూల్ గోడలకు పెయింట్స్ వేస్తున్నాం వాష్ రూం లో వాటర్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేస్తాం అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి,మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి,గాంధీ జ్ఞాన్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,ఆర్డీవో వి రామ్మూర్తి,తహిసిల్దార్ సురేఖ,ఎంపిడిఓ కృష్ణయ్య,ఎంఈవో పద్మయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించద్దు

**- సిరిసిల్ల జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్.**



సిరిసిల్ల, ఏప్రిల్ 04 తెలంగాణ వాణి

సిరిసిల్ల జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గితే, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రము నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులు ఉదయము మేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఐ.డి.ఓ.సి వద్ద కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. పోలీసు వారి చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వివరించారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... సిరిసిల్ల జిల్లాలో 4 వేల 313 ఎకరాలకు సంబంధించి 6029 మంది రైతులు పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా 1614 మంది రైతులకు 2860 ఎకరాలను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పెండింగ్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన ఎస్టీ రైతులందరికీ పట్టాలు అందాలని 10 రోజులలో సమస్య పరిష్కారం కాకపోతే సంబంధిత అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి చేపట్టిన పనులకు 1 కోటి 8 లక్షల నిధులను మంజూరు కోసం సింగరేణికి రాసామని అధికారులు తెలుపగా, సంబంధిత వివరాలు అందిస్తే సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ఆ నిధులు వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎస్సీ ఎస్టీ చైర్మన్ హామీ ఇచ్చారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టడానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, రోడ్డు భవనాలు, ముఖ్య ప్రణాళిక అధికారి పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో నిధులు పక్క దారి పట్ట వద్దని , ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.సబ్సిడీ కింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తం సద్వినియోగం జరిగి యూనిట్లకు గ్రౌండ్ అయ్యే విధంగా ప్రత్యేక చోరువ చూపాలని అన్నారు. సీ.ఎం.ఓ. కార్యాలయం లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు బాగా పనిచేస్తున్నారని మంచి పేరు ఉందని, ఆ పేరు కాపాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఎటువంటి మరణాలు లేకుండా మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల రక్షణ కై, కుక్కలు, కోతుల సమస్య పరిష్కారం కోసం కు సోలార్ ప్యానల్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రతిపాదనలు 7 రోజుల్లో సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పై 233 ఫిర్యాదులు రాగా 233 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని, 136 చార్జి షీట్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్ నమోదైన కేసులో 116 మందికి, చార్జి షీట్ దశలో 57 మందికి మొత్తం కోటి 28 లక్షల 87 వేల 500 రూపాయల పరిహారం చెల్లించడం జరిగిందని, మిగిలిన 194 బాధితులకు చెల్లించాల్సిన కోటి 45 లక్షల 30 వేల రూపాయలు త్వరగా మంజూరు చేసేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ ఎస్టీలకు 100% పని దినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ప్రభుత్వం రూపొందించిన డైట్ మెన్యూ ను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. స్టడీ సర్కిల్ లో విద్యార్థులకు అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం కింద రాజీవ్ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ యువతకు అర్హత మేరకు రుణాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నియామకాలలో సైతం 15% ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ కోసం అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ...ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల సూచనలు, ఆదేశాలను అధికారులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సభ్యులు వివిధ అంశాల పై కోరిన సమాచారాన్ని, ప్రతిపాదనలను నిర్దిష్ట సమయంలో అందించాలని పేర్కొన్నారు.ఎస్సీ,స్టడీ సర్కిల్ కోసం భూమి కేటాయింపు చేయడం జరిగిందని, అక్కడ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ , సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రజల నుండి వారి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ.ఎస్పీ. శేషాద్రిని రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారీ రాధా భాయి, డి.ఎస్పీ. చంద్ర శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనము
## 13తులాల బంగారం,వెండి అపహరణ

మెట్పల్లి:ఏప్రిల్4

పట్టణంలోని సాయిరాం కాలనీలో ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు పగలగొట్టి దొంగలు బంగారు నగలు,వెండి పట్ట గొలుసులు అపహరించారు.మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం ఏఎన్ఎంగా ఉద్యోగ నిమిత్తం ఎల్దాసు శ్యామల ఉద్యోగ నిమిత్తం ప్రతిరోజు బోయినపల్లి మండలానికి వెళ్లి విధులు ముగించుకొని తిరిగి వస్తోంది. అలాగే బుధవారం సాయంత్రము ఇంటికి వచ్చేసరికి ఇంటి ప్రధాన ద్వారం తాళం పగల కొట్టి బీరువా తాళం పగలగొట్టి అందులోని 13 తులాల బంగారు అభరణాలు, 20 తులాల వెండి అభరణాలతో పాటు, వెండి కడాలని కూడా దొంగలు అపహరించినట్లు బాధితురాలు శ్యామల ఫిర్యాదు చేసింది. దొంగతనం జరిగిన ఇంటిని మెట్పల్లి డి.ఎస్.పి రాములు, సీఐ అనిల్ కుమార్,ఎస్సై కిరణ్ కుమార్ సందర్శించినారు.క్లూస్ టీమ్ కు సమాచారమే బాగా ఆనవాళ్లను సేకరించరు శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## చిగురుమామిడి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందబోయిన శ్రీనివాస్

**ఎస్సై బండి రాజేష్ విఆర్ బదిలీ..**



చిగురుమా మిడి ఏప్రిల్ 4
( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్సైగా సందబోయిన శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.చిగురుమామిడిలో ఎస్సైగా పనిచేసిన బండి రాజేష్ కరీంనగర్ విఆర్ కు బదిలీ అయ్యారు.సంవత్సరన్నర కాలంపాటు చిగురుమామిడి మండలంలో విధులు నిర్వర్తించిన ఎస్సై రాజేష్ బదిలీ అయ్యారు. కరీంనగర్ క్రైమ్ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించిన శ్రీనివాస్ చిగురుమామిడి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాస్ కు మండల ప్రజలు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు.

## మొక్క నాటిన-విప్



ధర్మారం: ఏప్రిల్ 04( తెలంగాణ వాణి విలేఖరి)

ధర్మారం మండల పర్యటనలో బాగంగా శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కనాటి పరిరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహశీల్దార్ ఎండి వకీల్, ఏఎంసీ చైర్మెన్ ఎల్ రూప్లా నాయక్,తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు విశేష స్పందన

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**

కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

కరీంనగర్ పట్టణంలోని రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉదయం గ్రామాలలో సాయంత్రం డివిజన్లలో పాదయాత్ర కొనసాగుతుందని 3,22,24,25 డివిజన్లలో కొనసాగి సుభాష్ నగర్ బుద్ధ విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు.గాంధీ మహాత్ముడు వంద సంవత్సరాల క్రితం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన విషయం ఈ తరానికి తెలుపుకుంటూ అదే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించుకుంటూ బిజెపి నాయకులు అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజలలోకి వెళు న్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,స్థానిక డివిజన్ల భాద్యులు గంట కళ్యాణి శ్రీనివాస్,దండి రవీందర్,జిడి రమేష్,కల్వల రామచంద్రం,కుర్రపోచయ్య,కీర్తి కుమార్,ముల్కల కవిత,యనమల మంజుల, మెండి చంద్రశేకర్, కర్ర రాజాశకర్,ముక్క భాస్కర్,రాజకుమార్,రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలి.

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**



సిరిసిల్ల, ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ రేషన్ కార్డుల జారీ పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ... మన జిల్లాలో ప్రజాపాలన, మీ సేవా, ఇతర మార్గాల ద్వారా రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన 30 వేల 977 దరఖాస్తులను ఆన్ లైన్ లో ఎంటర్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ కార్డు దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో విచారణ ప్రారంభించాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్ లకు పంపారని, మనకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన వారితో ముసాయిదా జాబితా రూపొందించాలని, గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు తీసుకుని వాటిని పరిష్కరించి తుది జాబితా గ్రామసభల ద్వారా ఆమోదింప చేసుకుని రేషన్ కార్డు జారీ చేయాలని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డు జారే కావద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి రాధా భాయి, డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జోగినాథ స్వామి రథ శిఖర స్థాపన

అందోలు, ఏప్రిల్ 4 : (తెలంగాణ వాణి ఆర్ సి)



జోగిపేట లొ శ్రీ జోగినాథస్వామి రథ శిఖర స్థాపన కార్యక్రమాన్ని భక్తులు ఘానంగా నిర్వహించారు. శుక్రవారం నాడు జోగినాథ స్వామి వారి రథ శిఖర గుండ్లకు గుట్టపై ఉన్న జోడు లింగాల జోగినాథ స్వామి ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం గుట్ట పై నుండి ఊరేగింపుగా మేల తాళాలతో గౌని చౌరస్తా వద్దకు తీసుకు వెళ్ళి గౌనీ పై నుండి శోభాయమానంగా ఉన్న ఇనుప రథం పైన శిఖర భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో రథోత్సవం కమిటీ అధ్యక్షులు డాకూరి గాలయ్య గారి శివశంకర్ కమిటీ నిర్వాహకులు పట్లూరి శివ శేఖర్, సురేందర్ గౌడ్, రామా గౌడ్, రంగ సురేష్, చింతల సురేష్, చాపల వెంకటేశం, తమ్మలి నర్సింలు, డాకూరి వెంకటేశం, కమిటి సభ్యులు నర్రా నగేష్, బాయికాడి శ్రీశైలం, కొత్త శ్రీనివాస్, పిట్ల లక్ష్మణ్, రెడ్డి పల్లి బ్రహ్మయ్య, ప్రేమ్ కుమార్, పాండు రంగం, బెలురు రవీందర్, నవీన్ గౌడ్, మదిరే మురళి, రంగం పేట కుమార్, శరత్ బాబు, మహేందర్, ఉల్వల మణయ్య, అంబటి రాములు ఉల్వల రాజు అలయ అర్చకులు మదుపతి బద్రప్ప, సిద్దేశ్వరప్ప, ప్యాలాల శంకర్, జనార్ధన్ గౌడ్ మరియు భక్త జనం పాల్గొన్నారు.

## రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**- రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

హుజురాబాద్: ఏప్రిల్ 4, (తెలంగాణ వాణి)

దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్ లో రైతు సంఘాల నేతలు, మేధావులతో సదస్సు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు శుక్రవారం హుజురాబాద్ లోని సమాఖ్య కార్యాలయంలో వెల్లడించారు. పారిశ్రామీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులకు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు, రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతూ చర్చలు జరుగుతున్నాయని ఇది శు భ పరిణామమని పోలాడి రామారావు పేర్కొన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధనకు దీర్ఘ కాలిక ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు. తాము చేపట్టబోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతుందని ఇది రైతన్నలు, రైతు కూలీలు అభ్యున్నతి కి నవ శకానికి నాంది పలికుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి సుజాత నియామకం.

నల్గొండ టౌన్:ఏప్రిల్04 (తెలంగాణ వాణి ఆర్.సి)

నల్గొండ పట్టణంలోని పెద్ద బండకు చెందిన ఎగ్గడి సుజాత జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియాకమయ్యారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా నియామకం ఉత్తర్వులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై విశ్వాసంతో పార్టీ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు ముందుంటూ శక్తివంచన లేకుండా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాల్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**- మీడియా కాన్ఫరెన్స్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్.**



కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 04 (తెలంగాణ వాణి)

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు.మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అధికారులకు ఆదేశించారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు.రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.... సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అధికారులకు వెల్లడించారు.సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని తెలిపారు.నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

## బుగ్గారం పట్టణ నూతన ముస్లిం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

**-అధ్యక్షులుగా ఎండి అబ్దుల్ రహిమాన్-**



జగిత్యాల/బుగ్గారం: ఏప్రిల్04 (తెలంగాణ వాణి విలేకరి)

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో బుగ్గారం ముస్లిం సంఘ సభ్యులు అందరు కలిసి నూతనంగా ఒక కార్యవర్గ సభ్యత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యవర్గ సభ్యత్వంలో ముస్లిం కమిటీ ఆలోచన మేరకు ఎండి అబ్దుల్ రెహమాన్ అందరి సమైక్యంతో అందరు కలిసి ఏకగ్రీవంగా కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఎండి ముజ్జు ప్రధాన కార్యదర్శి ఎండి పైజాన్ క్యాషియర్ గా ఎండి మున్వర్ షరీఫ, కార్యదర్శిగా ఎండి బాబర్ ఎండి యాసిన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి రఫీ ఎస్.కె జుబేర్ ఎండి అక్రమ్ ఎండి అర్జున్ ఎస్కే కలీం కలిసి ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం డి అక్బర్ షరీఫ్ రెహమాన్ ఇస్మాయిల్ జలీల్ రెహమాన్ జాఫర్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో కష్టపడాలి

**- ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి: ఏప్రిల్ 4 (తెలంగాణ వాణి)



సుల్తానాబాద్ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని ఇష్టంతో కష్టపడితే నే అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా సాధిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు , శు క్రవారం రోజున సుల్తానాబాద్ ఆల్ ఫోర్స్ పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జోష్ పేరిట పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడుకోలు సమావేశం అద్యంతం ఉల్లాసభరితంగా సాగింది , ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగంలో నిత్య శిక్షణతో ఆనుకున్నది సాధించవచ్చున్నారు , మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న మార్పులను గమనించాలన్నారు , ప్రతినిత్యం విద్యార్థులు మంచి వాతావరణానికి అలవాటు పడాలి అన్నారు , చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు , భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంటుందని దాన్ని మంచి మార్గంలో ప్రయాణించే విధంగా మీరే చూసుకోవాలన్నారు ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులుగా గానే ఉంటారని , ఆచరించేది మాత్రం మీరేనని అన్నారు , అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా పలువురు ప్రసంగాలు ఆలోచింపజేశాయి , అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు జ్ఞానికలను అందజేశారు , ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థిని ,విద్యార్థులు ,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

# సినీ వినోదం

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana



## తెలుగు చిత్ర పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేసిన నటి ఫాతిమా సనా షేక్

దంగల్ మూవీ లో నటించిన నటి ఫాతిమా సనా షేక్ తెలుగు చిత్ర పరిశ్రమపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. కెరీర్ ప్రారంభంలోనే కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక డైరెక్టర్ తనతో అనుచితంగా ప్రవర్తించాడని ఆమె అన్నారు .ఓ సినిమా విషయంలో హైదరాబాదుకు వచ్చినప్పుడు ఆ డైరెక్టర్ తెలుగు చిత్రపరిశ్రమలో రాణించాలన్న, అవకాశాలు రావాలన్నా అన్నిటికీ సిద్ధంగా ఉండాలని, ఏ పని అయినా చేయాలని  అన్నారని ఆమె తెలిపింది.

## నేను నా బాడీలోని ప్రతి భాగాన్ని తాకి అలా చేస్తా: తమన్నా





మిల్కీ బ్యూటీగా పేరుతెచ్చుకున్న నటి తమన్నా ఇటు సినిమాల్లో, అటు వెబ్ సిరీస్ లో, ఇంకా పలు వాణిజ్య ప్రకటనల్లో తీరిక లేకుండా బిజీగా ఉంటోంది.'శ్రీ' సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన తమన్నా అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో కుర్రకారకు మత్తేకించే తమన్నా దాదపు టాలీవుడ్ లో స్టార్ హీరోలందరి సరసన నటించింది. ప్రస్తుతం ఆమె 'ఓదెల-2 సినిమాలో నటిస్తోంది. ఐటెం సాంగ్స్, వెబ్ సిరీస్ లలోనూ అలరిస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా తన బాడీపై బోల్డ్ కామెంట్స్ చేసింది. నా శరీరాన్ని చూసుకొని మురిసిపోతాను,నేను నా బాడీలోని ప్రతి భాగాన్ని తాకుతాను, నా బాడీలోని ప్రతి బాగానికి, నా అందాన్ని ఆరాధిస్తాను, ఆనంద పడతాను అని బోల్డ్ కామెంట్స్ చేసింది. తమన్నా చేసిన బోల్డ్ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## వివాదంలో గాయకుడు ఉదిత్ నారాయణ్

సినీ గాయకుడు ఉదిత్ నారాయణ్(69) లైవ్ కాన్సర్ట్‌లో తన అభిమానిని ముద్దు పెట్టుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాగా దీనిపై ఆయన 'నేనేమి తప్పుచేయలేదు'అన్నారు. విషయంలోకి వెళితే 1990 దశకం నాటి హిందీ సినిమా'మొహ్రా' పాట 'టిప్ టిప్ బర్సా పానీ'కి ఆయన పర్ఫామెన్స్ చేస్తున్నప్పుడు ఓ ఫిమేల్ అభిమాని సెల్ఫీ తీసుకోడానికి స్టేజి మీదకు వెళ్లింది. ఫోటో స్నాప్ తీసుకున్నాక గాయకుడు ఉదిత్ నారాయణ్ ఆమె పెదవులపై ముద్దు పెట్టుకున్నాడు. ఈ వివాదంపై ఆయన అభిప్రాయం తెలుసుకోడానికి పిటిఐ ప్రయత్నించినప్పుడు ఆయన వ్యాఖ్యానించడానికి, స్పష్టీకరణ ఇవ్వడానికి నిరాకరించారు.అయితే ఆయన తన అభిమానిని ముద్దు పెట్టుకున్న వీడియో చాలా వైరల్ అయింది. 'మై కిలాడీ తూ అనాడీ', 'మై యహా హూ', 'అయ్ అజ్‌నబీ' వంటి బ్లాక్‌బస్టర్ పాటలు పాడి ప్రసిద్ధుడైన ఉదిత్ నారాయణ్‌ను క్షమాపణలు చెప్పమని అనేక మంది సోషల్ మీడియా యూజర్లు డిమాండ్ చేశారు. కాగా ఆయన మాత్రం 'నేనెలాంటి తప్పు చేయలేదు' అన్నారు. కాగా ఆయన నిర్వహించిన ఆ కాన్సర్ట్ ఎక్కడ, ఎప్పుడు నిర్వహించారన్నది స్పష్టం




# అందమైన నభా చీర కట్టు

చాలా రోజుల తర్వాత నభా నటేష్ నడుము అందం చూపిస్తూ చీర కట్టు ఫోటోలను షేర్ చేసింది. ఫోటోలు షేర్ అయిన తక్కువ సమయంలోనే భారీ ఎత్తున లైక్స్, షేర్స్ దక్కించుకుంది. %దీఎ: ఎబజూఖుఎఱ ణవంఎ ఎ 4 ఖీవఎ 2025 12:00~ూవీ% 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లో మంచి పేరు దక్కించుకుంది. ఆ సమయంలోనే స్టార్ దర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం వల్ల టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి ఫ్యూచర్ ఉందని అంతా భావించారు. అయితే కరోనా వల్ల ఈ అమ్మడి కెరీర్ ముందుకు వెనక్కి అయ్యింది. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అత్యధిక సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందని అంతా భావించారు. కానీ కథ రివర్స్ అయ్యింది. %ూశ్రీంశీ =ముఎ% – సంజయ్ దత్ ఇమేజ్‌ను నాశనం చేసారు! ఆరోపణలకు హిరాణీ జవాబు!! ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వచ్చిన ఇమేజ్ నభా నటేష్ కెరీర్‌కి పెద్దగా ఉపయోగపడలేదు. ఆ తర్వాత చేసిన కొన్ని సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. అందుకే ఈ మధ్య కాలంలో ఆచితూచి సినిమాలను చేస్తోంది. ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ రెగ్యులర్‌గా వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందంతో అలరించింది. ఈసారి చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెటిజన్స్ చూపు తిప్పలేక పోతున్నారు. గతంలో ఎన్నో సార్లు మోడ్రన్ డ్రెస్‌లు, స్కిన్ షో చేసే ఫోటోలను షేర్ చేసింది. కానీ ఈసారి చాలా డీసెంట్‌గా చీర కట్టు ఫోటోలతో కన్ను తిప్పనివ్వడం లేదు.



Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JERIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com